**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్**
**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**

# అనాథలు మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా పథకం

## Scheme for Educating Orphans & Children with Special Needs

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) లిమిటెడ్రాష్ట్రం లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం"అనాధలు మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా పథకం" ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద అర్హులైన అనాథలకు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి చదువుకోసం, తత్సంబంధిత ఖర్చుల కోసం అనగాపాఠశాల / కళాశాల రుసుములు, పుస్తకాలు, హాస్టలు మరియు భోజన (మెస్ ఛార్జీలు) తదితర ఖర్చుల నిమిత్తం ABC ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది.

### ఆశయం

అనాథ బ్రాహ్మణ విద్యార్థులు మరియు ప్రత్యేక అవసరాలు గల బ్రాహ్మణ పిల్లలు తమ చదువులను నిరాటంకంగా కొనసాగించేలా చూడటం. ఈ సహాయాన్ని ABC ప్రత్యక్షంగా అందజేయడమూ, లేదా ప్రత్యేకించి ఇందు నిమిత్తం నిధులను సమకూర్చదలిచే దాతలకు అవకాశాన్ని కల్పించడమో చేస్తుంది.

### పరిధి

గుర్తింపు పొందిన పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలలో 1వ తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు ఏ తరగతి యైనా చదువుతున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన బ్రాహ్మణ అనాథ విద్యార్థులకు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఈ పథకం వర్తిస్తుంది.

### అనాథ పిల్లలకు అర్హత

- విద్యార్థి తో పాటు అతని తల్లిదండ్రులు ఇద్దరు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారైవుండాలి. తల్లిదండ్రులు జీవించి వున్నప్పుడు ఆంధ్రప్రదేశ్లో నివసించినవారైవుండాలి.

### ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అర్హత

- విద్యార్థి తో పాటు అతని తల్లిదండ్రులు ఇద్దరు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారైవుండాలి. తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.
- తల్లిదండ్రుల/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు మాత్రమే) మించరాదు.

### దరఖాస్తు ప్రక్రియ

- బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మరియు ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలలో ఎక్కడైనా నివసిస్తున్న అనాథ లేక ప్రత్యేక అవసరాలు గల (శారీరక లేక మానసిక వైకల్యం గల) పిల్లలు ఎవరైనా ఆన్ లైన్ లో (www.andhrabrahmin.ap.gov.in ద్వారా)నిర్ణీత ఫార్మాట్ లో రిజిస్టర్ చేయించుకోవచ్చు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల విషయంలో తమ తల్లిదండ్రులతో కలిసి వుంటున్న వారు కూడా ఆదాయ పరిమితికి లోబడి అర్హులే. (ఏదైనా ఇబ్బంది వుంటేటోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు).

- భారతీ పథకం క్రింద ఆర్థిక సహాయం పొందిన విద్యార్థులు కూడా ఈ పథకం క్రింద అదనపు సహాయానికి దరఖాస్తు చేసుకోవచ్చు.
- దరఖాస్తుదారుడు (లేక అతని / ఆమె సంరక్షకులు) ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdfలో) అప్ లోడ్ చేయాలి :
    - విద్యార్థి ఆధార్ కార్డు
    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం లేదా 'మీ-సేవ' జారీ చేసిన ఒక సమీకృత (కుల, ఆదాయ, నివాస(ధృవీకరణ పత్రాన్ని ఒకే PDF పైలులో సమర్పించాలి.
    - విద్యార్థి పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
    - దరఖాస్తుదారుడు చదువుతున్న లేదా చేరదలుస్తున్న పాఠశాల / కళాశాల / ప్రత్యేక విద్యాసంస్థ వివరాలు.
    - సుమారుగా అవసరమైన వ్యయం వివరాలు (బోధనా రుసుము, వసతి, భోజన రుసుము).
    - విద్యార్థి యొక్క పొదుపు బ్యాంకు ఖాతా (లేక సంరక్షకుడు మరియు విద్యార్థి సంయుక్త ఖాతా) వివరాలు. (విద్యార్థి ఆంధ్రప్రదేశ్ లో లేక తెలంగాణాలో చదువుతుంటే ఆంధ్రాబ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (SBI) లోనే ఖాతా వుండాలి. ఇతర రాష్ట్రాలలో చదువుతుంటే ఏ జాతీయ బ్యాంకులోని ఖాతా అయినా ఆమోదయోగ్యమే)
    - ప్రత్యేక అవసరాలు గల పిల్లల విషయంలో వారి తల్లి తండ్రుల / సంరక్షకుని వార్షికాదాయమునకు సంబంధించి ధృవీకరణ పత్రం.

**ఎంపిక విధానం**

- దరఖాస్తుల పరిశీలన, అంతిమ ఎంపికను ABC వారి రాష్ట్రస్థాయి కమిటీ(SLSC) చేపడుతుంది
- ఎంపికైన విద్యార్థుల జాబితాను వెబ్ సైట్ లో పెడతారు.
- ఎంపికైన విద్యార్థి యొక్క విద్యా విషయికమైన ఖర్చుల మొత్తాలను (పాఠశాల / కళాశాల / వసతిగృహం / భోజన రుసుముల వంటి వాటిని) పిల్లవాడి / సంరక్షకుని బ్యాంకు ఖాతాకు గాని లేక పాఠశాల / విద్యాసంస్థ బ్యాంకు ఖాతాకు గాని ABC నేరుగా చెల్లిస్తుంది.